**ట్వంటీ ఫస్ట్ సెంచరీ ఫాక్స్**
**భౌగోళిక లంచగొండితనం వ్యతిరేక & అవినీతి వ్యతిరేక విధానం**
**అమలు తేది: జూలై 1 2017**

**పరిచయం**

ట్వంటీఫస్ట్ సెంచరీ ఫాక్స్ ('కంపెనీ') ప్రపంచవ్యాప్తంగా వ్యాపారం చేసే అన్ని దేశాల్లో అవినీతి నిరోధక చట్టాలను తు.చ. తప్పక పాటిస్తూ నిజాయితీ, పారదర్శకతలకు కట్టుబడి వ్యాపారం నిర్వహిస్తుంది. మా వ్యాపార నియమాలు మరియు సిద్ధాంతానికి అనుగుణంగా ఉండటమే కాకుండా, మేము వ్యాపారం నిర్వహించే అనేక కార్యక్షేత్రాలు లంచగొండితనం మరియు అవినీతిపై అభియోగం నడపటం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపుతున్నాయి. ఒక కార్యక్షేత్రానికి మరొక కార్యక్షేత్రానికి మధ్య అవినీతి నిరోధక చట్టాల వివరాలలో తేడా ఉండవచ్చు. ఈ పాలసీ కేవలం ఏదైనా ఒక కార్యక్షేత్రం యొక్క చట్టంపై ఆధారపడింది కాదు. దానికి బదులుగా, కంపెనీ ఉద్యోగులు మరియు ఏజంట్లు అందరూ తమ వ్యాపార కార్యకలాపాలు ఆ చట్టాల లక్ష్యాలకు అనుగుణంగా ఉన్న మన ప్రాధమిక నియమాలకు అనుగుణంగా ఉండేలా సునిశ్చితపరచుకోవడంలో వారికి సహాయపడటానికి స్పష్టమైన మార్గదర్శకత్వం మరియు ఉదాహరణలు అందించడానికి ఇది ప్రయత్నిస్తుంది: మనం లంచాలు చెల్లించము, మనం అవినీతిలో పాల్గొనము మరియు మన ఆర్థిక మరియు వ్యాపార లావాదేవీలలో నిజాయితీతో వ్యవహరిస్తాము. అయినప్పటికీ, మన ఉద్యోగులు వారు పనిచేస్తున్న కార్యక్షేత్రాలలో చట్టాల ద్వారా విధించబడిన ఏవైనా అదనపు న్యాయ నిబంధనలు మరియు పరిమితులను కూడా ఎల్లప్పుడూ తప్పక పాటించాలి. వర్తించే చట్టం గురించి మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే, మీరు మీ బిజినెస్ యూనిట్ యొక్క న్యాయ విభాగం నుండి లేక 21CF న్యాయ విభాగం నుండి మార్గదర్శకత్వం కోరాలి.

కంపెనీ  విధానంలోని ఈ చట్టాలు, సిద్ధాంతాలకు అనుకూలంగా ఉండాలని; వీటికి లోబడి వ్యవహరించాలని ఆకాంక్షిస్తోంది, అవసరంగా పేర్కొంటోంది. ఈ విధానంలో పొందుపరిచిన నియమాలకు, చట్టాలకు ఇది అనుబంధం.

**ఈ విధానం ఎవరికి వర్తిస్తుంది?**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీ, దాని గరిష్ట యాజమాన్య అనుబంధ సంస్థలకు మరియు విభాగాలకు చెందిన ప్రతి డైరెక్టర్‌కు, అధికారికి, ఉద్యోగికి మరియు కంపెనీ మరియు దాని అనుబంధ విభాగాల తరఫున పనిచేసే తృతీయ పక్షాలకు (థర్డ్ పార్టీస్) ఈ విధానం వర్తిస్తుంది. (తృతీయ పక్షాలతో ఉన్న రిస్కుల గురించి దయచేసి దిగువ ఉన్న సెక్షన్ చూడండి.) దీనికి తోడు, మీ సంబంధిత వ్యాపార యూనిట్ అదనపు నియంత్రణలు, మార్గదర్శకాలు కలిగి ఉండవచ్చు. మీరు వాటిని చదివి తప్పక పాటించాలి.

**ఏమిటీ ఈ విధానం?**

కంపెనీ అవినీతిని, లంచగొండితనాన్ని అన్ని రూపాల్లో నిర్ద్వందంగా నిషేధించింది. మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కంపెనీకి గానీ, అనుబంధ విభాగాలకు గానీ, మరే ఇతర పార్టీకి గానీ - వాణిజ్య

ప్రయోజనం చేకూర్చే విధంగా చట్ట విరుద్ధ మార్గంలో చర్య తీసుకునేలా లేదా తీసుకోకుండా ఉండేలా ప్రభావితం చేయడానికి ఏదైనా విలువైనదాన్ని ఇవ్వడం గానీ ఇస్తాననడం గానీ చేయకూడదు. ఒక ప్రభుత్వ అధికారి అధికార లంచం లేదా ప్రైవేటు పార్టీ వ్యాపార లంచంలో మీరు పాలుపంచుకోవద్దు.
(దయచేసి దిగువ ఇచ్చిన ఈ నిర్వచనాలను చూడండి: i) విలువ గల వస్తువు ii) అధికార అవినీతి iii) ప్రభుత్వ అధికారి అంటే ఎవరు? iv) వ్యాపార సంబంధ అవినీతి) ఈ విధానమును ఉల్లంఘించమని మిమ్మల్ని నిర్దేశించే అధికారం కంపెనీలో ఎవరికీ లేదు.

## 'విలువ గల వస్తువు' అంటే ఏమిటి?

లంచం అనేది డబ్బు లేదా ఒక భౌతిక వస్తువు రూపంలోనే ఉండాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు లంచం ఇలా ఉండొచ్చు. గ్రహీత యొక్క కుటుంబ సభ్యునికి ఉద్యోగమివ్వడం కోసం ఉపకారం చేయడం తమకు నచ్చిన ఛారిటీకి (దాతృత్వ సంస్థ) ఇచ్చే చందా రూపంలో ఇవ్వడం. దుబారాగా ఖర్చు చేయటం లేదా అతి ఎక్కువసార్లు ఆతిథ్యం ఇవ్వటం రూపాల్లో కూడా లంచం ఉండవచ్చు. మిమ్మల్ని 'విలువ గల వస్తువు' ఏదైనా ఇవ్వమని అడిగి**తే లేక మీరు ప్లాన్ చేస్తే,** ఆ కానుకను బహిర్గతం చేయటం మీకు గానీ, కంపెనీకి గానీ ఏమైనా ఇబ్బంది, కష్టాలు తీసుకువస్తాయా అని ఆలోచించాలి.

## 'అధికార లంచం' అంటే ఏమిటి?

ఈ విధానం ఉద్దేశాల ప్రకారం, ప్రభుత్వ అధికారికి లంచం ఇవ్వడం; 'అధికార లంచం'గా పరిగణింపవచ్చు. మీరు ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపే సమయాల్లో, ఈ విధానము మార్గదర్శకంగా తీసుకుని తగు జాగ్రత్తతో వ్యవహరించాలి. చాలా సందర్భాల్లో అవతల పార్టీ ప్రభుత్వ అధికారి అయితే చట్టాలు, నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయి. అవతల పార్టీ ప్రభుత్వ అధికారి అయితే ప్రైవేటు పార్టీలలో ఆమోదయోగ్యమైన కానుకలు, ఆతిథ్యం పూర్తిగా నిషిద్ధం. న్యాయపరిధిని బట్టి, ఆ అధికారులకు ఇచ్చే చిన్న కానుకలు కూడా చట్ట విరుద్ధంగా పరిగణింపబడవచ్చు.

వీటిని ఉదాహరణలుగా చెప్పవచ్చు... ఒక ప్రభుత్వ అధికారి వివేచనను, లైసెన్స్ పొందేలా; పర్మిట్ పొందేలా, అధికారం ఇచ్చేలా; పన్ను/ధర నిర్ణయంలో అనుకూలంగా వ్యవహరించడానికి సమ్మతించేలా లేదా షెడ్యూల్ చేసిన పన్ను ఆడిట్‌ను రద్దు చేయడం వంటివి చేసేలా ప్రభావితం చేయడానికి ఒక కానుక,డబ్బు, విలువ కలిగిన వస్తువు ఇవ్వడం.

ప్రభుత్వ అధికారులకు సంబంధించి పాస్ త్రూ పేమెంట్స్ ప్రమాదంపై కూడా తగినంత అవగాహన కలిగి ఉండాలి. పాస్ త్రూ పేమెంట్స్ అంటే విలువ కలిగిన దానిని తృతీయ పక్షం స్వీకరించినట్టు కనపడినప్పటికీ అది వాస్తవానికి ప్రభుత్వ అధికారికి ఉద్దేశించినదై ఉంటుంది. ఈ విధంగా తృతీయపక్షం ఒక మార్గంగా ప్రభుత్వ అధికారులకు ఉపయోగపడతారు. సాధారణంగా తృతీయ పక్షంతో పొంచి ఉన్న ప్రమాదాలను దిగువ చర్చించడం జరిగింది. ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించిన పనిలో (ఉదాహరణకు ఒక లైసెన్స్‌ను గానీ ఒక పర్మిట్‌ను గానీ పొందేందుకు) కంపెనీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఒక తృతీయ పక్షాన్ని ఏజెంటుగా నియమించడంలోనే స్వాభావికంగా ఒక రిస్కు ఉండవచ్చు. ఇటువంటి పరిస్థితులలో తృతీయ పక్షాన్ని కొనసాగించడానికి, మీ వ్యాపార యూనిట్ న్యాయ విభాగము లేదా ట్వంటీ ఫస్ట్ సెంచరీ ఫాక్స్‌కి తెలియజేసి ముందస్తు అనుమతి తీసుకోవాలి.

## ప్రభుత్వ అధికారి అంటే ఎవరు?

ఈ విధానం ఉద్దేశాల రీత్యా, దిగువ పేర్కొన్నవారు ప్రభుత్వ అధికారులుగా పరిగణింపబడతారు. ఒక ప్రభుత్వ లేదా ప్రపంచ ప్రజాసంస్థల ఉద్యోగి లేదా అధికారి (ఏ శాఖ లేదా ఏజెన్సీ అయినా కలిపి);

అధికారిక హోదాలో ప్రభుత్వం తరపున లేదా ప్రపంచ ప్రజాసంస్థలో పనిచేస్తున్న వ్యక్తులు (ఏ శాఖ లేదా ఏ ఏజెన్సీ అయినా కలిపి ); ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న సంస్థ లేదా నియంత్రణలో ఉన్న సంస్థ యొక్క అధికారి, డైరెక్టర్ లేదా ఉద్యోగి; రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి; చట్టసభ సభ్యుడు, సైనిక అధికారులు; రాజకీయ పార్టీ అధికారి లేదా ఉద్యోగి; మరియు రాజకీయ కార్యాలయానికి చెందిన వ్యక్తి.

ఒక సంస్థలో ప్రభుత్వానికి తక్కువ  యాజమాన్య ప్రయోజనం ఉన్నా లేదా ప్రభుత్వానికి పరిపాలన నియంత్రణ లేకున్నా కూడా అ ది 'ప్రభుత్వ అధీనం'లో ఉన్నట్టుగా పరిగణించాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. మీరు లావాదేవీలు నడుపుతున్న సంస్థలో ప్రభుత్వానికి యాజమాన్య నియంత్రణ లేదా యాజమాన్య భాగస్వామ్యం ఉన్నట్లయితే, తదుపరి మార్గదర్శకత్వం కోసం న్యాయవిభాగాన్ని సంప్రదించండి.

ఒక దేశంలో సాధారణంగా ప్రభుత్వ అధికారి కానివారు, ఇతర దేశంలో ప్రభుత్వ అధికారి హోదా కలిగి    ఉంటారని దృష్టిలో ఉంచుకోండి. ఉదాహరణకు విమాన పైలెట్స్, వైద్యులు లేదా విలేఖరులు ప్రభుత్వ నియంత్రణ, ప్రభుత్వ యాజమాన్య సంస్థలకు  పనిచేస్తుంటే, అవినీతి నిరోధక చట్టానికి సంబంధించిన ప్రభుత్వ అధికారులుగా గుర్తిస్తారు. ఒక వ్యక్తి ప్రభుత్వ అధికారా కాదా అన్నదానిపై మీకు ఏమైనా సందేహం ఉంటే, తదుపరి మార్గదర్శకత్వం కోసం న్యాయ విభాగాన్ని సంప్రదించండి.

**<u>వాణిజ్య లంచగొండితనం అంటే ఏమిటి?</u>**

ప్రభుత్వ అధికారికి కాకుండా ప్రైవేట్ పార్టీకి ఇచ్చే లంచాన్ని వాణిజ్య లంచగొండితనం అంటారు. ఒక వ్యక్తి లేదా కంపెనీ ఉద్యోగి లేదా ఏజెంట్ వారి యజమాని నుండి లేదా ప్రధాన కార్యనిర్వాహకుడి నుండి ఒక వ్యాపార ప్రయోజనం పొందేందుకు, కాపాడుకొనేందుకు లంచానికి పాల్పడితే సాధారణంగా అది వాణిజ్య లంచగొండితనంగా పరిగణింపబడుతుంది. కంపెనీ అత్యున్నత ప్రయోజనాల కోసం, ఉద్యోగులు పనిచేస్తారని అని భావించే కంపెనీ ఉద్యోగుల బాధ్యతలను లంచం బలహీనపరుస్తుంది. ఒకవేళ మీ చర్యలు ఇతర ఉద్యోగులను, ఏజెంట్లను యజమాని పట్ల విధేయత లేకుండా, విశ్వాస ద్రోహంతో ప్రవర్తించేందుకు కారణమైతే, అది వాణిజ్య లంచగొండితనంగా పరిగణింపబడుతుంది. అందువలనే మీరు మరో వ్యక్తిని తమ యజమానికి సంబంధించిన విధులను అనుచితంగా నిర్వహించే విధంగా వారికి విలువ గల వస్తువు ఏదైనా ఇవ్వటం కానీ, ఇస్తానని వాగ్దానం కానీ చేయకూడదు. అదేవిధంగా గ్రహీతకు విలువ గల వస్తువు తీసుకొనేందుకు అనుమతి లేనప్పుడు లేదా గ్రహీత దానిని స్వీకరించడం అసంబద్ధం అయినప్పుడు కూడా అది పూర్తిగా నిషేదం.

తమ కంపెనీ యొక్క ఉత్పత్తిని లేదా సేవలను కొనుగోలు చేసేందుకు ఒక ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్‌కు రహస్యంగా కానుక గానీ, ముడుపు గానీ ఇచ్చి అంగీకరింపజేయటాన్ని వాణిజ్య లంచగొండితనానికి ఉదాహరణగా చెప్పవచ్చు. కింది స్థాయి వ్యక్తులకు మాత్రమే వాణిజ్య లంచగొండితనం పరిమితం కాదు అని దృష్టిలో ఉంచుకోండి! కొన్ని సందర్భాల్లో తమ కంపెనీకి ప్రయోజనం పొందేట్టుగా వారి తరపున చర్యలు తీసుకొనేందుకు ఉన్నత హోదాల్లో ఉన్న కార్యనిర్వాహకులకు లంచాలు ఇవ్వబడతాయి. 'ఒక వ్యక్తికి కంపెనీ పట్ల తనుకున్న విధిని బలహీనపరచటం' - వ్యాపార లంచగొండితనాన్ని అర్థం చేసుకోవటంలో కీలకం.

**<u>తృతీయ పక్షంతో ఉన్న రిస్క్‌పై మనమెందుకు ఆందోళన చెందాలి?</u>**

కంపెనీ, దాని గరిష్ట భాగస్వామ్యం ఉన్న అనుబంధ సంస్థలు, విభాగాలు, వాటి యొక్క అధికారులు, డైరెక్టర్లు, అందరు ఉద్యోగులు కలిసి భాగస్వాముల, సప్లయర్ల, ఏజెంట్ల, వర్తకందారుల లేదా ఇతర తృతీయ పక్షం (థర్డ్ పార్టీ) చర్యలకు చట్టపరంగా బాధ్యత వహించవలసి ఉంటుంది. కంపెనీ అధికారికంగా ఏ నేరం చేయక పోయినా, అది కంపెనీ న్యాయపరమైన, ప్రతిష్టకు సంబంధించిన సమస్యలు తీసుకురావచ్చు. కంపెనీ తనంతట తానే ప్రత్యక్షంగా చేయలేని చెల్లింపులను కంపెనీ తరపున తృతీయ పక్షం చేయకూడదని, కంపెనీ ప్రయోజనం కోసం తృతీయ పక్షం లంచాన్ని చెల్లించినా, అది కంపెనీ చెల్లించే లంచంగా పరిగణింపబడుతుందని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి.

అందువలనే ఉద్యోగులందరూ తృతీయ పక్షం (థర్డ్ పార్టీ) వారిని ఉపయోగించుకోవటంలో ఉన్న రిస్క్‌పై సరైన జాగ్రత్తలు తీసుకోండి. తృతీయ పక్షం వారిని నియమించుకునే ముందు తగినంత శ్రద్ధ తీసుకోవాలి. ఈ ఎంపికలో చూపవలసిన జాగ్రత్త కింద

వివరించిన వాటి కంటే విస్తృతంగా ఉంటుంది.

- పూర్వపరాల పరిశీలన లేదా ఇతర వినియోగదారుల రిఫరెన్సెస్;
- వెబ్‌లో మరియు కమర్షియల్ డేటాబేస్‌లో సెర్చ్ చేయటం;
- కంపెనీ అవినీతి వ్యతిరేక ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకొంటామని తృతీయ పక్షం నుండి ధృవపత్రం తీసుకోవటం;
- తృతీయ పక్షాలు చట్టబద్ధమైన నియమ నిబంధనలు, పాటించకపోతే రద్దు షరతులకు (టెర్మినేషన్ క్లాజెస్) అనుగుణంగా ఒప్పందం రద్దు అవుతుందని రాతపూర్వక కాంట్రాక్ట్‌లలో న్యాయపరిభాష చేర్చటం;
- లంచగొండితనం వ్యతిరేకతపై శిక్షణ తీసుకోవటం;
- ఆడిట్‌లు నిర్వహించటం; మరియు
- పొందే సేవలకు నగదు పరిహారం మరియు షరతులు, సహేతుకమైనవిగా, సరైనవిగా ఉండేట్టు చూసుకోవటం.

మీరు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు పరిస్థితిని బట్టి మారుతూ ఉంటాయి. అవినీతి ఎక్కువగా కొన్ని దేశాలు లంచగొండితనానికి పేరు పొంది ఉంటాయి. అందువల్ల లంచగొండితనం కారణంగా ఎక్కువ ముప్పు కలిగి ఉంటాయి.

అంతేగాక, కొన్ని నిర్ణీత వ్యాపార సంబంధాలతో ఉన్న రిస్క్, ఇతర వ్యాపార సంబంధాల కంటే ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణక ు కంపెనీ తరపున పనిచేయడానికి నియమించుకున్న ఒక తృతీయపక్షంతో (థర్డ్ పార్టీ) ఎక్కువ రిస్క్ ఉండి, మనకు సమీప దూర ంలో ఉండి ఒక పూర్తి అయిన వస్తువును అమ్మే మరొక తృతీయ పక్షంతో (థర్డ్ పార్టీ) ఏ రిస్క్ ఉండకపోవచ్చు. అందుకే ఆయా ని ర్ణీత పరిస్థితులలో ఎంత రిస్క్ ఉంటుందో మనం తీసుకొనే జాగ్రత్త కూడా అంతే ఉండాలి.

తృతీయపక్షం (థర్డ్ పార్టీ) సంబంధాలలో హై రిస్కుకు సంబంధించి కొన్ని ఉదాహరణలు:

- ఒక ఏజెంట్‌ను కంపెనీ తరపున పనిచేసేందుకు నియమించినపుడు.
- ప్రభుత్వ అధికారులతో వ్యవహారాలు నడిపేందుకు ఒక ఏజెంట్‌ను నియమించినపుడు.
- సమస్యాత్మక దేశంలో ఏజెంట్‌ను నియమించినపుడు.
- ఏజెంట్ ఇంతకుముందు కంపెనీతో పనిచేసిన అనుభవం లేని కొత్తవాడు అయినప్పుడు.

తృతీయ పక్షాల (థర్డ్ పార్టీ) విషయంలో పరిశీలించవలసిన అంశాలకు కొన్ని ఉదాహరణలు:

- ఏదైనా ప్రాంతంలో వృత్తిలో నైపుణ్యం గానీ, అనుభవం గానీ లేని స్థానిక ఏజెంట్‌ను ఒక పనికోసం నియమించేందుకు ప్రభుత్వ అధికారి నుండి వచ్చే విన్నపాలు, ఒత్తిడి లేదా సలహాలు.
- తృతీయ పక్షం (థర్డ్ పార్టీ)కి ప్రభుత్వ అధికారితో దగ్గరి లేదా ముఖ్యమైన సంబంధం ఉన్నప్పుడు, ప్రత్యేకించి ఆ అధికారికి కంపెనీ వ్యాపార సంబంధ విషయాలలో నిర్ణయాధికార విధులు ఉన్నప్పుడు.
- తృతీయ పక్షంకు ఒక కంపెనీతో లేదా వ్యక్తితో దగ్గరి లేదా ముఖ్యమైన సంబంధం ఉన్నప్పుడు, ప్రత్యేకించి ఆ కంపెనీ లేదా వ్యక్తి వ్యాపారం పొందేవారు అయినప్పుడు లేదా కంపెనీకి వ్యాపార ప్రయోజనం పొందాలని, నిలుపుకోవాలని చూసేవారు అయినపుడు.
- చెక్‌ల ద్వారా, ఆన్‌లైన్ నగదు బదిలీ (వైర్ ట్రాన్స్‌ఫర్)ల ద్వారా చెల్లింపులు ఆశించినపుడు, దానికి బదులు ఇతర అసాధారణ పద్ధతులలో చెల్లింపులు చేసినపుడు; మధ్యవర్తులు, తృతీయ పక్షం (థర్డ్ పార్టీ) ఖాతాల ద్వారా చెల్లింపులు చేసినపుడు, సేవలు పొందిన దేశాలలో కాక ఇతర దేశంలో

చెల్లింపులు చేసినపుడు; అధిక మొత్తం కమిషన్‌లు లేదా పొందిన సేవలకు ఇచ్చే కమిషన్‌లు సహేతుకం కానప్పుడు.

- ఒక ప్రతిపాదించిన ఏజెంట్ (అతడు/ ఆమె) తాను అసంబద్ధ చెల్లింపులు చేయనని రాతపూర్వక హామీ ఇచ్చేందుకు తిరస్కరించినపుడు.

__వ్యాపార కానుకలు మరియు ఆతిథ్యం గురించి ఏమిటి?__

ప్రతిఫలంలా లేదా ప్రభావితం చేసే ఉద్దేశంతో ఉండే బహుమతులను (చిన్నవైనా, పెద్దవైనా) ఇవ్వకూడదు. తీసుకోకూడదు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇచ్చే కానుకలు, ఆతిథ్యం, ఇతరులను అసంబద్ధంగా కంపెనీకి సానుకూలంగా వ్యవహరించమని కోరకూడదు.

రాతపూర్వక చట్టాల ద్వారా నిషేదం ఉంటే తప్ప, ట్వంటీ ఫస్ట్ సెంచరీ ఫాక్స్ అవసరాలకు అనుగుణంగా కంపెనీ విధానాలను సాధారణ వ్యాపార మర్యాదలను ఇచ్చి పుచ్చుకోవటానికి కంపెనీ విధానాలు అనుమతిస్తాయి.

- ప్రభుత్వ అధికారులకు అందించే కానుకలు, వినోదం మరియు ఆతిథ్యం ఆ అధికారి అమెరికా ప్రభుత్వ అధికారి అయినపుడు తప్పనిసరిగా ప్రభుత్వ సంబంధాల కార్యాలయం నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి లేదా ఆ అధికారి అమెరికాకు చెందని అధికారి అయినపుడు మీ వ్యాపార యూనిట్ యొక్క న్యాయవిభాగము నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి.
  ప్రభుత్వ లేదా ప్రైవేటు సెక్టార్‌లో ఇచ్చే కానుకలు, వినోదం మరియు ఆతిథ్యం సహేతుకమైన విలువ కలిగి గౌరవప్రదమైనదిగా లేదా గౌరవప్రదమైన వేదికపై ఇచ్చేట్టుగా ఉండాలి. అవి న్యాయబద్ధమైన వ్యాపార ఉద్దేశంతో ఇచ్చినవి అయి ఉండాలి. లేదంటే, మీ వ్యాపార యూనిట్ యొక్క కానుకలు, వినోదం మరియు ఆతిథ్యానికి సంబంధించి ఉన్న మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలి.
- దీనితో పాటు, సందర్భానుసారంగా (ఉదాహరణకు కొత్త సంవత్సరం లేదా ఇతర హాలిడే సీజన్‌లు) లేదా ప్రత్యేక సందర్భాలలో (వివాహం, శిశువు జననం, పదవీ విరమణ, అంత్యక్రియ) తక్కువ విలువ కలిగిన కానుకలు ఇవ్వటం లేదా తీసుకోవటంలో విఫలం అయితే అది అమర్యాదగా చూడబడుతుంది. అటువంటి కానుకలు తప్పనిసరిగా మీ వ్యాపార యూనిట్ రూపొందించుకున్న మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలి.
- వ్యాపార కార్యక్రమాల నిమిత్తం ప్రభుత్వ అధికారులను వారి కార్యాలయాల నుండి బయటకు తీసుకెళ్లేందుకు అయ్యే సహేతుకమైన ప్రయాణ ఖర్చులను, వసతి ఖర్చులను భరించేందుకు కంపెనీ అనుమతి ఇచ్చింది.
- ప్రభుత్వ అధికారుల ప్రయాణ ఖర్చులు మరియు ఇతర ఖర్చులను తిరిగి చెల్లించడానికి లేదా ఇవ్వడానికి అంగీకరించే ముందు మీ వ్యాపార యూనిట్ యొక్క న్యాయవిభాగము నుండి అధికారిక అనుమతి పొందాలి.

__ఈ నిషేదాలకు ఏమైనా మినహాయింపులు ఉన్నాయా?__

__బలవంతపు డబ్బు వసూలు లేదా నిర్భందం:__ మా ఉద్యోగుల, అధికారుల, డైరెక్టర్ల శారీరక ఆరోగ్యం మరియు భద్రత కంపెనీకి చాలా ప్రధానం. మీ క్షేమాన్ని ప్రమాదంలోకి నెట్టివేసే ఎటువంటి దానిని చేయమని మేం ఎప్పుడూ ఆశించం. అందువల్లనే మిమ్మల్ని బెదిరించి లేదా బలవంతపెట్టి మీతో లంచం ఇవ్వడం తప్పకపోతే, దానికి ఈ విధానం నియంత్రణలలో మినహాయింపు చేయవచ్చు. లేదా మీ శారీరక ఆరోగ్యం లేదా క్షేమం కాపాడుకొనేందుకు తప్పనిసరిగా లంచం ఇవ్వాల్సి వచ్చినప్పుడు, దానికి కూడా ఈ మినహాయింపు చేయవచ్చు. మీరు బలవంతంగా లంచం ఇచ్చే ప్రయత్నాలను తిరస్కరిస్తారని కంపెనీ ఆశిస్తుంది. కానీ అది మీ శారీరక ఆరోగ్యం, క్షేమాన్ని ప్రమాదంలోకి నెట్టివేసేంతవరకు చేయకూడదు. కానీ ఒకవేళ అటువంటి పరిస్థితి తలెత్తి, మీరు ఒక బలవంతంగా చెల్లింపు చేసినట్లయితే, సాధ్యమైనంత త్వరగా మొత్తం వాస్తవ విషయాన్ని మీ వ్యాపార యూనిట్ యొక్క న్యాయ విభాగానికి లేదా ట్వంటీ ఫస్ట్ సెంచరీ

ఫాక్స్‌కి నిజాయితీగా తెలియచేయండి. ఎటువంటి పరిస్థితుల్లోనూ, సంఘటనను దాయటానికి (కవర్ అప్) మీరు ప్రయత్నించకూడదు లేదా ఒకవేళ మీ దగ్గరి నుంచి బలవంతంగా డబ్బు వసూలు చేసే ప్రయత్నం విఫలమైనా, దాని గురించి న్యాయ విభాగానికి నివేదించండి.

<u>'సులభతరం చేయు చెల్లింపులు' (ఫెసిలిటేషన్ పేమెంట్స్)</u> - యూఎస్ (అమెరికా) చట్టం పరిమిత సందర్భాలలో 'సులభతరం చేయు చెల్లింపులను' అనుమతిస్తుంది. సాధారణంగా జరిగే ప్రభుత్వ పనులైన వీసా లేదా వర్క్ ఆర్డర్లను ప్రాసెస్ చేయటం లేదా టెలిఫోన్ సదుపాయం పొందటం వంటి పనులను త్వరితం చేయుటకు వాటిని నిర్వహించే కింది స్థాయి అధికారులకు తక్కువ విలువ కలిగినదానిని ఇవ్వటాన్ని 'సులభతరం చేయు చెల్లింపులు' అంటారు. అయితే, దేనిని 'సులభతరమైన చెల్లింపు'గా చూడాలి అన్నదానిపై సరైన స్పష్టత లేదు. కంపెనీ పనిచేసే ఇతర దేశాలు, యు.కె. కలిపి - అక్కడున్న న్యాయపరిధిలోని చట్టాలు సులభతరం చేయు చెల్లింపులను నిషేధించవచ్చు. అలాంటప్పుడు, అమలులో ఉన్న చట్టాలకు అనుగుణంగా నడుచుకోవటమే కంపెనీ విధానం అవుతుంది. సులభతరం చేయు చెల్లింపులను ఎప్పుడు చేయాలన్నా, మీ వ్యాపార యూనిట్ యొక్క న్యాయ విభాగాన్ని లేదా ట్వంటీ ఫస్ట్ సెంచరీ ఫాక్స్‌ను సంప్రదించండి. ఒకవేళ మీకు సులభతరం చేయు చెల్లింపు చేసే పరిస్థితి ఎదురవుతుందని అనుకున్నప్పుడు, ఉదాహరణగా మీరు ప్రపంచంలో ఒక ప్రాంతానికి ప్రయాణం చేయాలనుకున్నప్పుడు, ఆ ప్రాంతంలో 'సులభతరం చేయు చెల్లింపులు' సర్వత్రా ఉన్నట్లయితే, ముందస్తుగా న్యాయ విభాగం గైడెన్స్ తీసుకోండి. తద్వారా సులభతరం చేయు చెల్లింపుల విన్నపాలకు ఏ విధంగా స్పందించాలో మీకు తెలుస్తుంది.

**<u>ఎటువంటి రికార్డు నిర్వహణ అవసరం ఉంది?</u>**

కంపెనీ సరైన ఆర్థిక నియంత్రణలకు, ఖాతాపద్దులకు కట్టుబడి ఉంది. కంపెనీ యొక్క అన్ని ఖాతా పుస్తకాలు, రికార్డులు తప్పనిసరిగా అన్ని లావాదేవీలను, చెల్లింపులను ప్రతిబింబించడమే గాక, అవి తప్పనిసరిగా కంపెనీ ఆర్థిక విధానాలకు, నియంత్రణలకు అనుగుణంగా ఉండాలి. బలవంతపు డబ్బు వసూలు విభాగంలో పేర్కొనట్టుగా, అసంబద్ధంగా చేసినటువంటి చెల్లింపులను కూడా ఖచ్చితమైన వివరాలతో రికార్డులలో పొందుపరచాలి. లావాదేవీల వాస్తవ స్వభావాన్ని బట్టి కప్పిపెట్టే తప్పుడు, అసంపూర్ణం అయిన లేదా కచ్చితంగా లేని పద్దులు నిర్ద్వందంగా నిషేధింపబడ్డాయి. ఇటువంటి రికార్డులు 'పుస్తకాల్లో లేనట్టివి' (ఆఫ్ ద బుక్స్)గా పరిగణింపబడతాయి.

**<u>ఈ విధానం ఉల్లంఘిస్తే వేసే జరిమానా ఏమిటి?</u>**

ఈ విధానం ఉల్లంఘించినపుడు తీసుకొనే క్రమశిక్షణ చర్యలు; ఉద్యోగిని ఉద్యోగం నుండి తొలగించడం మరియు ఒక తృతీయ పక్షం (థర్డ్ పార్టీ)తో వ్యాపార సంబంధాన్ని రద్దు చేయటం వరకు ఉండవచ్చు. పరిస్థితులకు హెచ్చరిస్తే కంపెనీ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను అప్రమత్తం చేస్తుంది. కొన్ని దేశాల్లో అయితే అవినీతిపై అనుమానం వచ్చినపుడు, సంబంధిత లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు నివేదించటం తప్పనిసరి. లంచగొండితనం వ్యతిరేక చట్టాలను ఉల్లంఘించిన వ్యక్తులకు సివిల్, క్రిమినల్ శిక్షలతో పాటు జరిమానా, జైలుశిక్షలు కూడా పడవచ్చు. మీ తోటి ఉద్యోగులు, కంపెనీకి కూడా అటువంటి జరిమానా వేయవచ్చు. వారు ప్రోత్సహించకపోయినా - ఆ వ్యవహారంతో సంబంధం లేకపోయినా వారికి జరిమానా వేయవచ్చు.

**<u>దుర్వర్తన గురించి అనుమానం వచ్చినప్పుడు లేదా తెలిసినప్పుడు మీరేం చేయాలి?</u>**

ఈ విధానం ఉల్లంఘనపై అనుమానం వచ్చినప్పుడు, దానిని సరిగా నివేదించటంలో విఫలమైతే, దానిని

కంపెనీ అత్యంత తీవ్రంగా పరిగణిస్తుంది. ఈ విధానం ఉల్లంఘనపై ఉద్యోగులకు అనుమానం వచ్చినా లేదా తెలిసినా వారు తప్పక దానిని వ్యాపార యూనిట్ యొక్క న్యాయ విభాగానికి లేదా ట్వంటీ ఫస్ట్ సెంచరీ ఫాక్స్ అలెర్ట్ లైన్‌కు తెలియజేయాలి. పూర్తి విశ్వాసంతో మీరు నిజాయితీ గల ఫిర్యాదు చేసినప్పుడు, ఒకవేళ ఫిర్యాదు విషయంలో పొరపడినప్పుడు, కంపెనీ మిమ్మల్ని ప్రతీకార చర్యల నుండి కాపాడుతుంది.

అలెర్ట్ లైన్ అనేది దేశీయ/ అంతర్జాతీయ టోల్ ఫ్రీ ఫోన్ నంబర్. ఈ అలెర్ట్ లైన్ సంవత్సరములో 365 రోజులు, రోజులో 24 గంటలు అందుబాటులో ఉండటం వలన ఏ సమయంలోనైనా - పగలైనా, రాత్రైనా - ఫోన్ చేయవచ్చు. విన్నపం మేరకు అలెర్ట్ లైన్‌లో అనువాద సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. అలెర్ట్ లైన్ ద్వారా పేరు బహిర్గతం కాకుండా కూడా ఫిర్యాదు చేయవచ్చు. కానీ గుర్తుంచుకోండి, పేరు లేకుండా వచ్చే ఫిర్యాదులు విచారణకు కష్టంగా ఉంటాయి. సాధ్యమైనంత మేరకు మీ గుర్తింపు వివరాలను కంపెనీ గోప్యంగా ఉంచడానికి ప్రయత్నిస్తుంది.

ప్రపంచవ్యాప్త (గ్లోబల్) అలెర్ట్‌లైన్ ఫోన్ నంబర్: 855-306-7925[1]
బ్రెజిల్ కొరకు అలెర్ట్‌లైన్ ఫోన్ నంబర్: 0800-892-0760
ఆర్జెంటినా కొరకు (అండ్ సౌత్ అండ్ సెంట్రల్ అమెరికా) అలెర్ట్‌లైన్ ఫోన్ నంబర్: 0800-444-1532
అలెర్ట్‌లైన్ వెబ్‌సైట్: http://21cf.alertline.com

[1] అంతర్జాతీయ డయలర్లు టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసే ముందు మొదట AT&T నెట్‌వర్క్‌లోకి ప్రవేశం పొందాలి. మీ దేశం యొక్క AT&T ఇంటర్నేషనల్ లోకల్ యాక్సెస్ కోడ్ కొరకు http://www.business.att.com/bt/international-dialing.jsp ని చూడండి.